RNI-TELTEL/2017/72695

16 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :223

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# సెంటిమెంట్ రిపీట్ కావాలె..
# వంద సీట్లు గెలవాలె

- చిలిపి పనులు, పిచ్చి చేష్టలు చేయకండి: సీఎం కేసీఆర్
- నోరు అదుపులో పెట్టుకోవాలంటూ అభ్యర్థులకు వార్నింగ్
- అహంకారం వల్లే గతంలో జూపల్లి ఓడిపోయారన్న కేసీఆర్
- అలకలు పక్కన పెట్టాలంటూ అభ్యర్థులకు క్లాస్ తీసుకున్న బీఆర్ఎస్ చీఫ్




హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎన్నికలు వస్తే ఆగమాగం కావొద్దని, ఓటు మన తలరాతులను మారుస్తుందని తెలంగాణ సీఎం కేసీఆర్ అన్నారు. ఎన్నిక్లల్లో రాయి ఏదో రత్నం ఏదో గుర్తించాలని చెప్పారు. స్పష్టమైన అవగాహనతో ఓటు వేస్తే గెలిచేది ప్రజలేనని అన్నారు. హుస్నాబాద్ లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన హుస్నాబాద్ గడ్డ ఆశీర్వాదంతో గత ఎన్నికల్లో బీఆర్ ఎస్ 88 సీట్లు గెలిచింని గుర్తుచేశారు. గడిచిన 9 ఏళ్లలో అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ వన్ గా ఉందన్నారు సీఎం కేసీఆర్. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పని చాలా హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని చెప్పారు. ఇప్పటి వరకు సాధించిన విజయాలు ఇలాగే కొనసాగాలన్నారు. కొన్ని పార్టీలు ఒక్క ఛాన్స్ అంటున్నాయని, 60ఏళ్ల పాటు ఏం చేశారని ప్రశ్నించారు. గౌరవెల్లి ప్రాజెక్టును ఎన్నికలు అయిపోయాక తానే స్వయంగా ప్రారంభిస్తానని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి ఆరు నెలల్లో లక్ష ఎకరాలకు నీళ్లు వస్తాయని తెలిపారు. కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో సతీష్ బాబును గెలిపించాలని కేసీఆర్ కోరారు. ఇదే సభలో సతీష్ బాబుకు బీఫామ్ అందించారు. బీఆర్ఎస్ 95 నుంచి 105సీట్లు గెలవడానికి హుస్నాబాద్ సభ నాంది కావాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు చిలిపి పనులు, పిచ్చి చేష్టలు చేయొద్దంటూ బీఆర్ఎస్ అభ్యర్థులను కేసీఆర్ హెచ్చరించారు. ప్రచారంలో నోరు అదుపులో పెట్టుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. ఈమేరకు తెలంగాణ భవన్ లో పార్టీ అభ్యర్థులు, నియోజకవర్గ ఇంచార్జ్ లతో ఆదివారం కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ అభ్యర్థులకు బీఆర్ఎస్ చీఫ్ క్లాస్ తీసుకున్నట్లు సమాచారం. పార్టీ కార్యకర్తలతో సామరస్యపూర్వకంగా మెదలాలని సూచించారు. తలబిరుసుతనంతో వ్యవహరిస్తే ఓటమి తప్పదని హెచ్చరించారు. గతంలో అహంకారం ప్రదర్శించడం వల్లే జూపల్లి ఓటమి పాలయ్యారని చెప్పారు. ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడేటపుడు

వివరాలు 2లో..

## మేనిఫెస్టో అంశాలు...

- సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి
- తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు కేసీఆర్ బీమా పథకం...93 లక్షల కుటుంబాలకు లబ్ది
- రూ.5 లక్షలతో బీమా సౌకర్యం... ప్రీమియం ప్రభుత్వమే చెల్లించేలా ఏర్పాట్లు
- సాధారణ మరణానికి కూడా కేసీఆర్ బీమా వర్తింపు
- తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు సన్న బియ్యం... 'తెలంగాణ అన్నపూర్ణ' పథకం ద్వారా సన్నబియ్యం సరఫరా
- ఆసరా పించన్ల మొత్తం దశలవారీగా పెంపు
- పింఛన్లు ఏడాదికి రూ.500 చొప్పున రూ.5 వేల వరకు పెంపు
- రైతు బంధు మొత్తం దశలవారీగా రూ.16 వేల వరకు పెంపు... ముందుగా రూ.12 వేలకు పెంపు
- అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు రూ.400కే గ్యాస్ సిలిండర్
- జర్నలిస్టులకు రూ.15 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు
- ఆరోగ్యశ్రీ బీమా మొత్తం రూ.15 లక్షలకు పెంపు
- దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలకు పెంపు
- పేద మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్
- హైదరాబాదులో మరో లక్ష డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం
- అనాథ బాలల కోసం పటిష్టమైన అర్బన్ పాలసీ
- అసైన్డ్ భూములపై ఆంక్షల ఎత్తివేత
- ఇంటి స్థలం లేని పేదలకు ఇళ్ల స్థలాలు
- అసైన్డ్ భూముల సొంతదారులకు పట్టా హక్కులు
- ఓపీఎస్ డిమాండ్ పై ఉన్నతాధికారులతో కమిటీ




## బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఏం లేదు.. కాంగ్రెస్ మేనిఫెస్టోనే కాపీ కొట్టారు

- తెలంగాణ ఎన్నికలకు మోగిన నగారా
- నేడు మేనిఫెస్టో ప్రకటించిన సీఎం కేసీఆర్
- తమ 6 గ్యారెంటీలను పోలిన హామీలే ఇచ్చారన్న రేవంత్
- కేసీఆర్ ఆలోచించే శక్తిని కోల్పోయారంటూ ఎద్దేవా

హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్ ను దెబ్బ కొట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఏమీ లేదన్నారు. తమ పార్టీ హామీలను కాపీ కొట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను చూసి కేసీఆర్ కు చలి జ్వరం వచ్చిందన్నారు. అవినీతికి కేసీఆర్ బ్రాండ్ అంబాసిండర్ అన్న రేవంత్.. కేసీఆర్ కు శాశ్వతంగా విశ్రాంతి అవసరమని చెప్పారు. ఆలోచన చేసే సామర్థ్యం కేసీఆర్ కు లేదని, కేసీఆర్ బుర్ర కరప్ట్ అయిందన్నారు రేవంత్ రెడ్డి. సీఎం కేసీఆర్ 51 మందికే బీఫామ్ లు ఇచ్చారని మిగతా వాళ్లకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో డబ్బు, మద్యం ఇవ్వబోమని కేసీఆర్ అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. వందకు వంద శాతం కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని హామీ ఇచ్చారు.

## చంద్రబాబు ఆరోగ్య బులెటిన్ విడుదల చేసిన జైలు అధికారులు

- జైల్లో డీహైడ్రేషన్, అలర్జీకి గురైన చంద్రబాబు
- చంద్రబాబు ఆరోగ్యం నిలకడగానే ఉందని బులెటిన్ లో వెల్లడి
- చంద్రబాబు ప్రస్తుతం 67 కేజీల బరువున్నారని వివరణ



వివరాలు 2లో..


## 'భారత్ మాతా కీ జై' అంటేనే దేశంలో చోటు.. కేంద్రమంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



- రైతు కార్యక్రమంలో మంత్రి కైలాశ్ చౌదరి వివాదాస్పద వ్యాఖ్యలు
- తెలంగాణలో జాతీయవాద ఆలోచనలతో కూడిన ప్రభుత్వం రావాలన్న మంత్రి
- 'పాకిస్థాన్ జిందాబాద్' అని నినదించే వారికి ఇక్కడ చోటులేదన్న కైలాశ్

వివరాలు 2లో..

## ఢిల్లీలో భూకంపం.. పరుగులు తీసిన జనం




హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం సంభవించిం ది. అక్టోబర్ 15 ఆదివారం సాయంత్రం 4 గంటలకు భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో భూకంపం సంభవించింది. భూకంపం

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ ప్రచార రథం రెడీ..

- కేసీఆర్ కు యూపీ మాజీ సీఎం అఖిలేశ్ కానుక
- ఇటీవలే హైదరాబాద్ కు చేరుకున్న స్పెషల్ బస్సు
- నేడు హుస్నాబాద్ సభలో ప్రచార రథం ప్రారంభం

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి అధికార బీఆర్ఎస్ పార్టీ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుంది. హుస్నాబాద్ నుంచి పార్టీ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారానికి ఉపయోగించేందుకు సీఎం కేసీఆర్ కోసం ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ ఓ బస్సును అందించారు. ప్రత్యేకంగా తయారుచేసిన ఈ బస్సు ఇటీవలే హైదరాబాద్ కు చేరుకుంది. ఆదివారం

వివరాలు 2లో..




## చెవుల్లో గులాబీ పూలు పెడుతున్నారు..

### బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై కిషన్ రెడ్డి రియాక్షన్

హైదరాబాద్(శుభ తెలంగాణ): బీఆర్ఎస్ మ్యానిఫె స్టోపై కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పందించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ఈ ఎన్నికల మేనిఫెస్టోలో కొత్త హామీలు ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్ సకలజనుల ద్రోహి అని, తెలంగాణ ప్రజల చెవుల్లో గులాబీ పూలు పెడుతున్నారని విమర్శించారు. బెస్ట్ డ్రింకింగ్ పాలసీని అమలు చేస్తున్నారని, కేసీఆర్ సంపద పెంచాలని అంటున్నార ని అన్నారు.

వివరాలు 2లో..



## మన అంతరిక్ష సాంకేతికతను పంచుకోవాలని అమెరికా కోరుతోంది




హైదరాబాద్(శుభ తెలంగాణ): చంద్రయాన్-3 విజయం ఇస్రోకు మరింత పేరును తెచ్చిపెట్టింది. ఈ వ్యోమనౌ క అభివృద్ధి కార్యకలాపాలను చూసిన అమెరికా.. భారత అంతరిక్ష సాంకేతికతను

వివరాలు 2లో..

# చంద్రబాబు ఆరోగ్య బులెటిన్ విడుదల చేసిన జైలు అధికారులు

రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు విపరీతమైన వేడిమి, ఉక్కపోత కారణంగా డీహైడ్రేషన్, అలర్జీకి గురవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, చంద్రబాబు ఆరోగ్యంపై జైలు అధికారులు ప్రత్యేక బులెటిన్ విడుదల చేశారు. కోర్టు ఆదేశాల మేరకు చంద్రబాబు ఉన్న బ్యారక్ లో టవర్ ఏసీ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. చంద్రబాబు 67 కేజీల బరువు ఉన్నారని పేర్కొన్నారు. స్కిల్ కేసులో అరెస్టయిన చంద్రబాబుకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించగా, ఆయనను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే, ఇటీవల వేడి వాతావరణంతో ఆయన ఆరోగ్య పరిస్థితిలో మార్పులు వచ్చాయి. జైలు వైద్యాధికారితో పాటు రాజమండ్రి ప్రభుత్వాసుపత్రి వైద్యులు కూడా చంద్రబాబును పరిశీలించారు. చంద్రబాబు ఆరోగ్యంపై నివేదికను కోర్టుకు సమర్పించారు. చంద్రబాబుకు చల్లని వాతావరణం అవసరమని వైద్యులు సిఫారసు చేయగా, ఏసీబీ కోర్టు చంద్రబాబుకు ఏసీ సౌకర్యం అమర్చాలని ఆదేశాలు జారీ చేసింది.

# చంద్రబాబు బ్యారక్ లో ఏసీ పెడితే చాలదు... ఆయన బాడీ చెకప్ చేయాలి

### రాజమండ్రి జైల్లో చంద్రబాబుకు ఏసీ సదుపాయం

### ఏసీబీ కోర్టు ఆదేశాలు

### జైలు అధికారి బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారన్న ఎమ్మెల్సీ అశోక్ బాబు

### టీడీపీ గెలిస్తే వైసీపీ నేతలు బయట తిరిగే పరిస్థితి ఉండదని హెచ్చరిక

టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ఆయనకు ఏసీ సౌకర్యం కల్పించాలని ఏసీబీ కోర్టు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు స్పందించారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబు ఉంటున్న బ్యారెక్ లో ఎట్టకేలకు టవర్ ఏసీ ఏర్పాటు చేశారని, కానీ
చంద్రబాబుకు బాడీ చెకప్ చేయించాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో అశోక్ బాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ పై ధ్వజమెత్తారు. "జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ ఒక డాక్టర్ లా వ్యవహరించారు. పాత మెడికల్ హిస్టరీ తెలుసుకోకుండా మాట్లాడారు. 2,039 మంది ఖైదీల్లో చంద్రబాబు నాయుడు ఒక్కరినే ప్రత్యేకంగా చూడలేమంటూ జైలు అధికారి బాధ్యతారాహిత్యంగా మాట్లాడారు. 140 కోట్ల మంది భారతీయుల్లో జగన్ ఒక్కడే. అలాంటి వ్యక్తికి హెలికాప్టర్, బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, సెక్యూరిటీ ఇవన్నీ ఎందుకు? ఆయన సీఎం అనే కదా! అలాగే చంద్రబాబు కూడా హై ప్రొఫైల్ ఉన్న వ్యక్తి... కాబట్టి ప్రత్యేకంగా చూడాలి. జగన్ చంచల్ గూడ జైల్లో ఎంజాయ్ చేసినట్లు చంద్రబాబు ఎంజాయ్ చేయటంలేదు. చంద్రబాబు మూడుసార్లు ముఖ్యమంత్రిగా, మరో మూడుసార్లు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు... అలాంటి వ్యక్తికి కనీస గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత లేదా? జైలును అత్తగారి ఇల్లులా మార్చిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదన్న విషయాన్ని వైసీపీ నేతలు తెలుసుకోవాలి. చంచల్ గూడ జైలును వైసీపీ కార్యాలయంగా మార్చి, అక్కడే పార్టీలో చేరికలు, పార్టీ సమావేశాలు నిర్వహించారు. షటిల్ ఆడుతూ చంచల్ గూడ జైలులో జగన్ కాలక్షేపం చేసిన విషయాన్ని వైసీపీ నేతలు మరచిపోయినా, ప్రజలు మరచిపోలేదు. 74 సంవత్సరాల చంద్రబాబు డీహైడ్రేషన్, అలర్జీ సమస్యలతో బాధపడుతున్నారు. కేవలం డెర్మటాలజీ చెకప్ చేయిస్తే చాలదు, బాడీ చెకప్ చేయాలి. జైళ్ల అధికారులు డాక్టర్లు చెప్పింది యథాతథంగా చెప్పటంలేదు, వివరాలు దాస్తున్నారు. హెల్త్ బులిటెన్ విడుదల చేయటంలేదు. చంద్రబాబు బరువు నెల క్రితం ఎంత ఉంది, ఇప్పుడెంత ఉంది అనేది డాక్టర్లు చెప్పాలి. జైల్లో అపరిశుభ్ర వాతావరణం, కలుషిత నీటిని సప్లై చేయడం వల్లే చంద్రబాబుకు అలర్జీ వచ్చింది. జైల్లో ఉన్న డాక్టర్లు జీజీహెచ్ డాక్టర్లకు సమాచారం ఇచ్చారు. ఇప్పటికైనా చంద్రబాబు ఆరోగ్యం విషయంలో డాక్టర్ల రిపోర్టుని యథావిధిగా కుటుంబ సభ్యులకు ఇవ్వాలి. లేదా అదే రిపోర్టును జతచేస్తూ మీరు బులిటెన్ విడుదల చేయాలి.

సజ్జల ఒకలాగా, జైళ్ల డీఐజీ ఒకలాగా, మంత్రులు ఒకలాగా మాట్లాడడం సబబుకాదు. డీ హైడ్రేషన్ తో చంద్రబాబు గారు అస్వస్థతకు గురికావడంతో కోట్లాదిమంది తెలుగు ప్రజలు తల్లడిల్లుతుంటే వైసీపీ నాయకులకు నవ్వులాటగా ఉంది. అధికారంలో ఉన్నాము కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు, ఇష్టమొచ్చినట్లు చేస్తున్నారు.
అన్ని సమయాలు ఇలాగే ఉండవు. తెలుగుదేశం పార్టీ



అధికారంలోకి వస్తే వైసీపీ నాయకులు బయట తిరిగే పరిస్థితి ఉండదు. వైసీపీ వారు అన్నం తినే పరిస్థితులు కూడా ఉండవు. వైసీపీ నాయకులు బతికున్నంత కాలం చిప్ప కూడు తినాల్సిందే. వైసీపీ నాయకులు చేసిన అరాచకాలు అంతా ఇంతా కాదు. చంద్రబాబు ఆరోగ్య విషయంలో అవసరమైతే ఆయన వ్యక్తిగత వైద్యుల్ని అనుమతించాలి. చంద్రబాబుకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే" అని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు హెచ్చరించారు.

## నీడనిచ్చిన చెట్టును నరుక్కోవడం సరికాదు.. పొన్నాల రాజీనామాపై కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య రాజీనామాపై కాంగ్రెస్ కీలక నేత, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ ప్టాని వీడటం బాధకరమని అన్నారు. నీడను ఇచ్చిన చెట్టును నరుక్కొవడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ రాని నేతలు పెద్ద మనసు చేసుకుని.. టికెట్ వచ్చిన వారికి సహకరించాలని కోరారు. మంత్రి కేటీఆర్ అహంకారంతో వ్యవహరిస్తున్నారంటూ కోమటిరెడ్డి మండిపడ్డారు. ఇక, సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఎవరూ నమ్మే పరిస్థితి లేదని అన్నారు. కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మరన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు. కాగా.. పొన్నాల లక్ష్మయ్య రాజీనామాపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించిన విషయం తెలిసిందే. పార్టీలో అన్ని పదవులు అనుభవించి.. చచ్చే ముందు పార్టీ మారడం ఏంటని రేవంత్ రెడ్డి విమర్శించారు. అయితే, రేవంత్ రెడ్డి తీరుకు భిన్నంగా పొన్నాల లక్ష్మయ్య రాజీనామాపై కోమటిరెడ్డి స్పందించడం గమనార్హం.

## మరికాసేపట్లో తెలంగాణ భవన్ కు కేసీఆర్

### ఒక్కొక్కరిగా చేరుకుంటున్న నేతలు

### మధ్యాహ్నం పార్టీ మేనిఫెస్టో విడుదల

### అభ్యర్థులకు బీఫామ్ అందజేయనున్న సీఎం




**హైదరాబాద్** : పార్టీ మేనిఫెస్టో ప్రకటన.. బీఫామ్ లు అందజేత నేపథ్యంలో తెలంగాణ భవన్ కు బీఆర్ఎస్ నేతలు క్యూ కట్టారు. ఇప్పటికే దాదాపు నేతలంతా చేరుకున్నారు. కాసేపట్లో తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రానున్నారు. పార్టీ మేనిఫెస్టో విడుదల చేసి, అభ్యర్థులకు బీఫామ్ లు అందజేయనున్నారు. ఆపై ఎన్నికల ప్రచారంపై పార్టీ అభ్యర్థులకు దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది. ఆపై సాయంత్రం హుస్నాబాద్ లో జరగనున్న సభలో కేసీఆర్ పాల్గొంటారు. హుస్నాబాద్ నుంచే ఎన్నికల ప్రచారం మొదలుపెడతారని సమాచారం. తెలంగాణ భవన్ వద్ద మంత్రి మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజల మనిషి అని.. ఈ రోజు విడుదల చేయబోయే మేనిఫెస్టోలో ప్రజల సంక్షేమానికే ఆయన ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఎలాంటి హామీ ఇవ్వని అంశాలనూ ఆయన చేసి చూపిస్తారని వివరించారు. ఈ విషయం ప్రజలకు కూడా తెలుసని, రాష్ట్ర ప్రజలంతా ఆయన వెంటే ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే తప్పుడు హామీలను జనం నమ్మట్లేదని మల్లారెడ్డి చెప్పారు.

## చెవుల్లో గులాబీ పూలు పెడుతున్నారు..

- మొదటి పేజీ తరువాయి
సంపదను పెంచలేదని, అవినీతిని పెంచారని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేస్తోందన్నారు. కేసీఆర్ మరోసారి హామీలను తెలంగాణ ప్రజలను మభ్య పెడుతున్నారని, గత ఎన్నికల్లో హామీలను అమలు చేయలేదని కిషన్ రెడ్డి అన్నారు. అమలుకు నోచుకోని హామీలను ఎన్నో ఇస్తారని, కేసీఆర్ మాటలు, చేతలకు పొంత లేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సొంత ఫ్యామిలీ పాలసీని అమలు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలపై చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు.

## మన అంతరిక్ష సాంకేతికతను పంచుకోవాలని అమెరికా కోరుతోంది

- మొదటి పేజీ తరువాయి
తమతో పంచుకోవాలని చూస్తోంది. ఈ విషయాన్ని స్వయంగా ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథే చెప్పారు. అమెరికాలో సంక్లిష్టమైన రాకెట్ మిషన్లను అభివృద్ధి చేయడంలో నిమగ్నమైన నిపుణులు తమతో అంతరిక్ష సాంకేతికతను పంచుకోవాలని భారత్‌ను కోరినట్లు సోమనాథ్ తెలిపారు.దేశంలో అంతరిక్ష రంగంలోకి ప్రైవేట్ ప్లేయర్‌లు ప్రవేశించడానికి గల కారణాన్ని సోమనాథ్ వెల్లడించారు. కాలం మారిందని, భారతదేశం ఇప్పుడు అత్యుత్తమ పరికరాలు, రాకెట్‌లను తయారు చేయగలదని చెప్పారు. తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ అందుకే అంతరిక్ష రంగానికి తెరతీశారని అన్నారు. ఈరోజు దివంగత మాజీ రాష్ట్రపతి 92వ జయంతిని పురస్కరించుకుని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సోమనాథ్.. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. "మన దేశం చాలా శక్తివంతమైన దేశం. మీకు తెలుసా? మన జ్ఞానం, మేధస్సు స్థాయి ప్రపంచంలోనే అత్యుత్తమమైనది"అని ఇస్రో చీఫ్ అన్నారు.

## ఢిల్లీలో భూకంపం.. పరుగులు తీసిన జనం

- మొదటి పేజీ తరువాయి
తీవ్రత రిక్టర్ స్కేలుపై 3.1గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. ఈ భూకంప కేంద్రం హర్యానాలోని ఫరీదాబాద్?కు 13 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. భూకంపం ధాటికి ఇండ్లలో కొన్ని వస్తువులు కదలడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ భూప్రకంపనలకు సంబంధించిన దృశ్యాలను కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## 'భారత్ మాతా కీ జై' అంటేనే దేశంలో చోటు..

కేంద్రమంత్రి కైలాశ్ చౌదరి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇండియాలో ఉండాలనుకుంటున్న వారు తప్పకుండా 'భారత్ మాతాకీ జై' అనాల్సిందేనని తేల్చి చెప్పారు. వ్యవసాయశాఖ సహాయమంత్రి అయిన ఆయన బీజేపీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఓ రైతు కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో ప్రజాప్రతినిధులు వాడుతున్న భాషను
ఉద్దేశించి మాట్లాడుతూ.. వారికి గుణపాఠం చెప్పాల్సిందేనని, రాష్ట్రం (తెలంగాణ)లో జాతీయవాద ఆలోచనలతో కూడిన ప్రభుత్వం ఏర్పడాలని అన్నారు. ఇండియాలో ఉంటూ పాకిస్థాన్ జిందాబాద్ అంటారా? అని ప్రశ్నించారు. 'వందేమాతరం', 'భారత్ మాతా కీ జై' అన్న వారికే దేశంలో చోటు ఉంటుందని స్పష్టం చేశారు. "ఎవరైతే 'భారత్ మాతా కీ జై' అనరో,
ఎవరికైతే హిందూస్థాన్ మీద, భారత్ మీద విశ్వాసం లేదో, ఎవరైతే 'పాకిస్థాన్ జిందాబాద్' అంటారో వారు పాకిస్థాన్ వెళ్లిపోవాల్సిందే. అలాంటి వారికి ఇక్కడ స్థానం లేదు" అని మంత్రి తేల్చి చెప్పారు.

## బీఆర్ఎస్ ప్రచార రథం రెడీ..

- మొదటి పేజీ తరువాయి
(నేడు) జరగనున్న హుస్నాబాద్ ప్రచార సభలో ఈ బస్సును కేసీఆర్ ఉపయోగించనున్నారు. ఇందుకోసం ఈ ప్రచార రథం హుస్నాబాద్ కు పయనమైనట్లు సమాచారం. ప్రచార రథాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫొటో, కారు గుర్తు, భారతదేశ పటంతో ప్రత్యేకంగా డిజైన్ చేశారు. మొత్తం గులాబీ రంగుతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

## సెంటిమెంట్ రిపీట్ కావాలె.. వంద సీట్లు గెలవాలె

- మొదటి పేజీ తరువాయి
నోరు అదుపులో పెట్టుకోవాలని చెప్పారు. అలకలు పక్కన పెట్టి అందరితో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ ఎన్నికల ప్రచారానికి సోమ భరత్ కుమార్ ను సమన్వయకర్తగా నియమించినట్లు కేసీఆర్ చెప్పారు. ఏదైనా సమస్య ఎదురైతే 98480 23175 నంబర్‌కు ఫోన్ చేయాలని.. భరత్ కుమార్ 24 గంటలు అందుబాటులో ఉంటారని అభ్యర్థులకు సూచించారు. జూపల్లి కృష్ణారావు ఉదంతాన్ని కేసీఆర్ ప్రస్తావిస్తూ.. జూపల్లి కృష్ణారావు అని ఒకాయన ఉండే.. మంత్రిగా కూడా పని చేశారు. అయినా అహంకారంతో వ్యవహరించారు. ఇతర నాయకులతో మాట్లాడలేదు. దీంతో 2018 ఎన్నికల్లో ఓడిపోయారని చెప్పారు. ఒక మనిషితో మాట్లాడేందుకు అహంకారం ఎందుకని కేసీఆర్ ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా మనవి చేస్తున్నానంటూ.. ఈ ముఖ్యమైన సమయంలో మంచిగా మాట్లాడడం నేర్చుకోవాలని సూచించారు.ం

## ఫాస్ట్ ఫుడ్ తింటే..గొర్రె పొట్టేలు, మేకపోతు..ఫుల్ బాటిల్

చుక్క ముక్క లేకుండా దసరా పండగ నడవదు. దసరా వచ్చిందంటే కౌసు లేంది ముద్ద దిగదు. అందుకే ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని వినూత్నంగా ఆలోచించాడు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దసరా పండగ వేళ లక్కీ డ్రా నిర్వహిస్తున్నాడు. ధర్మపురి పట్టణంలో 15 ఏళ్లుగా ఫుడ్ ను ఆదరిస్తున్నారని.. అందుకే దసరా పండగ వేళ డ్రా పెట్టామని ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు తెలిపారు. ఈ డ్రా లోమొదటి బహుమతి గొర్రె పొట్టేలు, రెండో బహుమతిది మేక పోతు, మూడో బహుతి100 పేపర్స్ ఫుల్ బాటిల్, నాలుగో బహుమతిగా నాటుకోడి పుంజు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఐదో బహుమతి నాటుకోడి పెట్ట ఇస్తున్నామని చెప్పారు.

TELTEL/2017/72695
శుభ తెలంగాణ
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
16 అక్టోబర్ 2023
www.subhatelangana.in



# దేశంలోని బీసీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్న కేంద్రం




**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**భారతీయ ఓబీసీ సమాఖ్య సదస్సులో డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావ్
చట్టసభలలో రిజర్వేషన్లపై "బీసీ బిల్లు"ఓ బి సి సమగ్ర వికాసంకు "కుల గణన" ప్రవేశపెట్టాలి.
మహిళా బిల్లులో "ఓ బి సి సబ్ కోటా"చేర్చాలి
ఈ డిమాండ్ల సాధనకు జాతీయ ఉద్యమ నిర్మాణంకు తీర్మానం డిసెంబర్ నెల జంతర్ మంతర్ న్యూ ఢిల్లీ వద్ద భారీ ప్రదర్శనకు నిర్ణయం.
దేశంలోని ఓ బీసీల సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ఈ వర్గాలు చేస్తున్న డిమాండ్లను పెడచెవిన పెడుతున్న కేంద్ర ప్రభుత్వం వైఖరి ఆ ప్రజాస్వామ్య యుతమైనదని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులలో తాము ద్వితీయ శ్రేణి పౌరులుగా నిర్లక్ష్యం కాపాడుతున్నామని ఓ బీసీలు(ఓ బి సి )ఆందోళన చెందుతున్నట్లు డాక్టర్ వకుళాభరణం పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యం ప్రభుత్వానికి ఉండాల్సిన లక్షణం కాదని ఆయన పేర్కొన్నారు.
ఆదివారం నాడు ఖైరతాబాద్ లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ లో గల సమావేశ మందిరంలో భారతీయ ఓ బి సి సమైక్య జాతీయ సదస్సును నిర్వహించింది. సమాఖ్య అధ్యక్షుడు కె. కోటేశ్వర్ రావు సభాఅధ్యక్షత కార్యక్రమం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో పాటుగా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సామాజిక వేత్తలు, ఉద్యమకారులు భారీ స్థాయిలో పాల్గొన్నారు ముఖ్య అతిథిగా డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, ఆత్మీయ అతిథులుగా... సామాజికవేత్త రచయిత బి.ఎస్ రాములు రాష్ట్ర జైళ్ల శాఖ రిటైర్డ్ ఐ జి నరసింహ మున్నగు వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సదస్సులో సమాఖ్య "కండువా " ' లోగో "జెండా" కార్యాచరణ ప్రణాళికను ఆవిష్కరించారు.
సదస్సులో డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ......
చట్టసభలలో ఓ బి సి ప్రజా ప్రాతినిధ్యం జనాభా మేరకు లేకపోవడం దురదృష్టకరమన్నారు.
ఏళ్ల తరబడిగా ఈ వర్గాలు చట్టసభలలో రిజర్వేషన్లకై బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ, ఆదిశగా చర్యలు చేపట్టకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు.
"కుల గణన"శాస్త్రీయంగా చేపట్టి, ఓబీసీలను అన్ని రంగాలలో ఎదిగించడం కేంద్ర ప్రభుత్వం కనీస బాధ్యత అన్నారు. అందుకు కూడా కేంద్రం నిరాకరించడం దేశంలో ఇదొక "విషాదం"అని అన్నారు ఈ నేపథ్యంలో కేంద్రం వైఖరిని నిరసిస్తూ భారతీయ ఓ బి సి సమాఖ్యచేపట్టిన ఉద్యమానికి డాక్టర్ వకుళాభరణం సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలిపారు సమాఖ్యఅధ్యక్షుడు కే. కోటేశ్వరరావు ప్రసంగిస్తూ.... స్వాతంత్ర్య సమరంలా దేశవ్యాప్తంగా ఉద్యమించనున్నట్లు తెలిపారు. ఉద్యమంలో వివిధ విభాగాలుగా విభజించా మన్నారు. సిద్ధాంత భావజాల ప్రచారం, సదస్సుల నిర్వహణ, డిమాండ్లపై పరిపూర్ణ అవగాహన కల్పించి ప్రజలను ఉద్యమంలో బాగా సామ్యం చేస్తామన్నారు. డిసెంబర్ రెండో వారంలో న్యూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు.
హైదరాబాదులో కూడా డిసెంబర్ చివరి వారంలో దక్షిణాది రాష్ట్రాల ఓ బి సి ప్రతినిధుల సదస్సు నిర్వహిస్తామన్నారు.
ఆయా రాష్ట్రాల సీఎంలను కూడా ఆహ్వానిస్తామని తెలిపారు.

## లిటిల్ అండ్ యంగ్ అండ్ డైనమిక్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత దేవి ప్రతిష్ట



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**మండల కేంద్రంలో పాత బ్యాంకు వీధిలో ఎంతో శక్తి రూపమైన దుర్గామాత దేవిని ప్రతిష్టించారు. నవరాత్రులలో ప్రతి రోజు ఒక్కో అవతారాన్ని సూచించే శక్తి మరియు గుణాలను పూజిస్తూ దుర్గామాత యొక్క విభిన్న రూపానికి అంకితం చేయబడింది. మేము నవరాత్రిలు కూడా అలా చేసినప్పుడు, మేము ఆమె మంచితనంపై దృష్టి పెడతాము మరియు ఆకర్షణ యొక్క నియమాన్ని విశ్వసించాలంటే, ఆ ముఖ్యమైన లక్షణాలను మన స్వంత వ్యక్తిత్వాల్లోకి చేర్చవచ్చు. దుర్గా దేవి యొక్క ప్రతి అవతారం యొక ప్రత్యేక లక్షణాలను మనం నేర్చుకోగలము అని పద్మయ్యా చారి అయ్యవారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యసరపు గిరి చరణ్ గౌడ్, రేఖ వెంకటేష్, కల్లెడ అరవింద స్వామి, రేఖ విజయ్, దాసరోజు నవీన్, తరుణ్, శ్రీ సాయి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిపిఐ (యు ) వ్యవస్థాపక నేత, కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 15వ వర్ధంతి సభను జయప్రదం చేయండి ఎం సి పి ఐ యు పిలుపు



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**మియాపూర్ ముజఫర్ అహమ్మద్ నగర్ పార్టీ కార్యాలయం ముందు ఎంసిపిఐ యు మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంసిపిఐ యు వ్యవస్థాపక నేత, మాజీ శాసనసభ్యులు, అసెంబ్లీ టైగర్, వీరా తెలంగాణ సాయుధ పోరాట యోధులు, అమరజీ వి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 15వ వర్ధంతి సందర్భంగా మనువాదం– రాజ్యాంగం అనే అంశంపై అక్టోబర్ 17 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగు సభలు సదస్సులను జయప్రదం చేయాలని దానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.
పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంగడి పుష్ప మాట్లాడుతూ కామ్రేడ్ ఓంకార్ ఆనాడు గ్రామాలలో భూస్వాములు నాటి నైజాం పరిపాలనలో ఖాసీం రజ్వీ సేవలు కొనసాగిస్తున్న దోపిడీ,వెట్టి చాకిరి, బానిసత్వానికి మహిళలపై సాగిస్తున్న దారుణ ఆ కృత్యాలను వ్యతిరేకంగా పోరాటం చేశారు. నర్సంపేట నుంచి ఐదుసార్లు శాసనసభ సభ్యునిగా గెలుపొంది, బడుగు బలహీన, పీడిత ప్రజల గొంతుకు అయినందుకు ప్రజలే కామ్రేడ్ ఓంకార్ ని అసెంబ్లీ టైగర్ అని సంబోధించారు.అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్,హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు లాసాని రాజు,డివిజన్ కమిటీ సభ్యులు జి శివాని,ఎండీ సుల్తానా బేగం,కే రాజు,ఎం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ శ్రీ అబ్దుల్ కలాం 92 వ జయంతి



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**15-10-2023 న శ్రీ మానస ఆర్ట్స్ థియేటర్స్ - శ్రీ త్యాగరాయ గానసభ
భారత పూర్వ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం 92 వ జయంతి సందర్భంగా రఘుశ్రీ ఏర్పరిచిన కవి సమ్మేళనంలో ముందుగా
రవీంద్రబాబు అరవా ప్రార్ధనా గీతం పాడారు. అటు తర్వాత కోదాటి అరుణ కవిసమ్మేళనం నిర్వహించారు.
కవి సమ్మేళనంలో డాక్టర్ అబ్దుల్ కలాం గురించి ఇస్రో కృషి, చంద్రయాన్ -3 గురించి తన కవితలో చదివి అలరించారు. తదుపరి అందరికీ సన్మానం చేసారు.

## ఈ ప్రాంతం అభివృద్ధి నా లక్ష్యం.

- కిసాన్ పరివార్ అధినేత నవావత్ భూపాల్ నాయక్.



**శుభ తెలంగాణ :** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా డోర్నకల్ మండల కేంద్రంలో శివాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకొని మండల కేంద్రంలో , చిలుకోడు గ్రామంలో, ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారికి విగ్రహం వారి పూజలకు యాభై వేల రూపాయలు విరాళంగా కిసాన్ పరివార్ అధినేత నవావత్ భూపాల్ నాయక్ ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా కిసాన్ పరివార్ అధినేత నవావత్ భూపాల్ నాయక్.మాట్లాడుతూ.... డోర్నకల్ నియోజకవర్గంలో ఆ దుర్గామాత ఆశీస్సులతో సేవా కార్యక్రమాలు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని, దాంతోపాటు ప్రజల ఆశీర్వాదాలు కూడా కావాలని భూపాల్ నాయక్ అన్నారు.ఈ ప్రాంతం అభివృద్దే నా లక్ష్యం అని , దశాబ్ద కాలంగా వెనుకబడి ఉన్న ఈ ప్రాంతానికి అభివృద్ధి చేయడానికి వచ్చానని తెలిపారు మరియు అమ్మవారి ఆశీస్సులతో డోర్నకల్ నియోజకవర్గం ప్రజలు సిరి సంపదలతో సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారు .ఈ కార్యక్రమంలో భూపాల్ నాయక్ టీమ్ అచ్యుత్ రావ్,శివన్న,పరుశురాం,రంగన్న గౌడ్,భీమా నాయక్ ,వాసు నాయక్,గాంధీ నాయక్, సురేష్,ఎదెల్లి వెంకన్న,రామ్మూర్తి,వెంకటరమణ,హరిబాబూ,రాందాస్,భగత్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## విపక్షాల దిమ్మతిరిగేలా తెలంగాణ రాష్ట్రంలోని సంపండ వర్గాలకు లబ్ధి చేకూరేలా సీఎం కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టో

మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పెద్ద వంగర తెలిపారు.



**శుభ తెలంగాణ :**ఆదివారం రోజున తెలంగాణ భవన్ లో సీఎం కెసిఆర్ %దీ=ూ% పార్టీ 2023ఎన్నికల మేనిఫెస్టో ను విడుదల చేసిన సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ %ు=బొ% శాఖ మంత్రి ఆదేశాల మేరకు,
పెద్దవంగర మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ దగ్గర మండల %దీ=ూ% పార్టీ ఆధ్వర్యంలో బాంబులు కాల్చి,స్వీట్స్ పంపిణి చేసుకొని ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ %ూవీజ% చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహా రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు, మాజీ %ఖీూజూ% వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బంధు వెంకన్న,మండల నాయకులు శ్రీరామ్ సుదీర్, సలీదండి సుధాకర్, బొమ్మెరాబోయిన రాజు,%జ%. జ్ఞానేశ్వర చారి, మండల పార్టీ ప్రచార కార్యదర్శి పసులేటి వెంకట్రామయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, ఆరుట్ల వెంకట్ రెడ్డి,రెడ్డబోయిన గంగాధర్, కుకట్ల వీరన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్, సర్పంచ్లు గుగులోత్ పటేల్ నాయక్,ధరవత్ రాజేందర్, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, %దీ=ూ% నాయకులు మద్దెల ఆంజనేయులు,జాటోత్ హేమని, ధరవత్ దేవేందర్, జాటోత్ పూలసింగ్,మండల రైతు సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ గోపాల్, మండల %ంప% సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి,మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రసాని రామూర్తి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, మండల మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు %ఎం%. ఇబ్రహీం, ఉపసర్పంచ్లు ఉట్ల వీరా రెడ్డి, మొర్రిగాడుదుల శ్రీనివాస్, పోచారం గ్రామ పార్టీ కార్యదర్శి మద్దెల సారయ్య, %దీ=ూ% నాయకులు గాజుల ప్రసాద్ రావు,ఎర్ర వెంకన్న,గిరాగాని రవి, చిలుక పస్తాల వెంకటయ్య, జాటోత్ శక్రు రాయరావు స్వామి,రాంపాక ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు....

## సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ ప్రజలకు వరంగా ఉన్నాయి

అని MPP ఈదురు రాజేశ్వరి పెద్దవంగర తెలిపారు



**శుభ తెలంగాణ :** ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ %ు=బొ% శాఖ మంత్రి ఆదేశాల మేరకు చిట్యాల స్థానిక బస్టాండ్ సెంటర్లో %జవీ ఖజ=% ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా బాంబులు పేల్చి టపాసులు స్వీట్లు పంపిణీ పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరి రమేష్ ,ఉప సర్పంచ్ ఈదురు లచ్చన్న వార్డు సభ్యులు ఆవుల వసంత కొమ్మెల్లి రాపోలు అన్నపూర్ణ సుదర్శన్ గ్రామ పార్టీ ఉప అధ్యక్షులు మోగులగని హరీష్ ప్రధాన కర్యధర్శి వల్లపు పరమేష్ గ్రామ యూత్ అధ్యక్షుడు దేశెట్టి మహేష్ మాజీ వార్డు సభ్యులు ఆవుల సోమన్న %వీూూ% విద్యకమిటి చైర్మెన్ సోమగంటి శ్రీశైలం యూత్ నాయకులు కట్కూరి సోమలింగం రాపోలు దేవేందర్ తోట చందర్ తాండూరి యాకన్న %ఎం% కైరా గట్ల సాయికృష్ణ మాజీ విద్యకమిటి ఛైర్మెన్ వాల్లపు రమేష్ గట్ల వెంకటేశ్వర్లు తన్నీరు మధు దళిత నాయకులు ఈదురు సోమయ్య ఈదురు రాములు ఈదురు బిక్షం ఈదురు సొమ్మల్లు పెండోట యశ్వంత్ గుడ్ల వంశీ ఆవల సత్యనారాయణ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## పార్టీ ఆదేశిస్తే ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం..

**బి.ఎస్.పి ఎల్బీనగర్ ఇన్చార్జ్ జక్క యాదగిరి..**



**ఎల్బీనగర్,శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ ఎల్బీనగర్ ఇన్చార్జ్ జక్క యాదగిరి మాట్లాడుతూ... గత 12 ఏళ్ల నుండి ప్రజాసేవలో ఉన్నానని 18 నెలల నుండి ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు, బహుజన్ సమాజ్ పార్టీకి అందుబాటులో ఉన్నానని, పార్టీలో చేరి నుండి ఇప్పటిదాకా పార్టీ కార్యక్రమాలు గాని ప్రజలకు సంబంధించిన సమస్యల గురించి పోరాటం గాని తను ఎన్నో కార్యక్రమాలు చేశానని చెప్పారు. 2018 లో కూడా ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన అనుభవం ఉందని జక్క యాదగిరి తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశిస్తే ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి పార్టీ గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం జనరల్ స్థానమని, ఎల్బీనగర్ నియోజకవర్గంకు బీసీకి టికెట్ ఇస్తే చాలా ఎక్కువగా ప్రభావం ఉంటుందని అన్నారు.

## ఒరిస్సా ఉత్కల్ మని గోపాబంద్ దాస్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**ఒరిస్సా ఉత్కల్ మని గోపాబంద్ దాస్ నాల్గవ జయంతి కార్యక్రమ సందర్భంగా చందానగర్ క్రిస్టల్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన అవార్డు ఫంక్షన్ కార్యక్రమంలో ఒరిస్సా యూనియన్ మినిస్టర్, పార్లమెంటు సభ్యులు ప్రతాప్ చంద్ర సారంగి తో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఉత్కల్ కమ్యూనిటీ సభ్యులకు నాల్గవ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతాప్ చంద్ర సారంగి తో ఈ కార్యక్రమంలో నన్ను ఆహ్వానించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నివసిస్తున్నటువంటి ఒరిస్సా కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా భారతీయ జనతా పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని రాబోయే రోజుల్లో మీరంతా భారతీయ జనతా పార్టీని బలపరిచి గెలిపిస్తే తప్పకుండా మీ యొక్క కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ఒరిస్సా కుటుంబ సభ్యులను కోరారు

## బాల్య వివాహ రహిత జిల్లాగా మారుద్దాం: కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్..




**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం
తొర్రూర్ గ్రామం రాజీవ్ గృహకల్ప కాలనీలో బాల్య వివాహాల రహిత భారత్ కావాలంటే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆశ్రిత ఎన్జీఓ సంస్థ, 17వ వార్డు కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో మైనర్ బాలికు జరుగుతున్న వివాహాల వల్ల పిన్న వయసులోనే గర్భం దాల్చడం డెలివరీ కోసం ఆపరేషన్ చేయడం వలన కొన్ని సందర్భాల్లో తల్లికి, పుట్టిన బిడ్డకు ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాంటి అమానుష సంఘటనలు తనను ఎంతగానో కలచివేస్తున్నాయని కాబట్టి తనవంతు బాధ్యతగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించానని, సమాజంలో ఉన్న ప్రతీ ఒక్క తమ బాధ్యతగా భావించండి తమతమ పిల్లలకు సైతం బాల్యవివాహాల వలన కలిగే సమస్యల గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ సంస్థ సభ్యులు హేమలత, మహిపాల్, శ్రీనివాస్, రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

TELTEL/2017/72695
శుభ తెలంగాణ
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
16 అక్టోబర్ 2023
www.subhatelangana.in



**నల్లగొండ జిల్లా శుభ తెలంగాణ :**నకిరేకల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక శ్రీనివాస పంక్షన్ హాలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి.. కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థి గౌరవ మాజీ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా హాజరైయారు..
నకిరేకల్ మండలం ఓగోడ్ గ్రామ మాజీ యంపిటిసి, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు సుమారు 200 మంది వారి అనుచరులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గౌరవ మాజీ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు
ఈ సందర్భంగా వారు నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ..
ఈ రోజు నుండి విస్తృతంగా పని చేయండి
కొత్త పాత తేడా లేకుండా మెదటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ కార్యకర్తలను కాపాడుకుంట
మన అందరం లక్ష్యం కాంగ్రెస్ జెండాను ఎగురవేయడమే
మన గెలుపై అన్నిటికి పరిష్కారం



నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ 12 స్థానాలు కైవసం చేసుకుటుంది
బిఆర్ఎస్ మేనిఫెస్టో అంతా ఉత్త మాటలే
కాంగ్రెస్ మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుంది
ఎన్నికలకు కేవలం 45 రోజుల ఉన్నది కావున ప్రతి గడపకు ప్రతి ఒక్కరూ వెళ్లాలి
తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకునే సమయం వచ్చింది
రాష్ట్రంలో ఏ యెక్క ఎగ్జామ్ కూడ సరిగా నిర్వహించడం లేదు
ఇక్కడ ఇందిరాగాంధీ సోనియాగాంధీ రాజ్యం రావడమే కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మనవి..

# అంబరాన్ని అంటిన సంబరాలు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**శుభ తెలంగాణ :**మొదటి రోజు అయినా. ఎంగిలి పూల బతుకమ్మ పురస్కరించుకొని గీసుకొండ మండలంలోని ఉకల్ హవేలీ గ్రామంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు.తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి డీజే ఆటపాటలతో ఆడి పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. మొగసాని నాగదేవత. సంపత్ తో పాటు యువతి యువకులు మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు

# భీ- ఫామ్ అందుకున్న గాదరి కిషోర్



**శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ చేతుల మీదుగా తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా భీ- ఫామ్ అందుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్.

# జోరుగా తనిఖీలు భారీగా మద్యం పట్టివేత

**గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సమాచారం మేరకు మద్యం పట్టుకున్న ఎస్సై రాజు.**



**శుభ తెలంగాణ :**ఆదివారం రోజున బావోజి తండా, చిన్నవంగర గ్రామములో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు నునావత్ జ్యోతి %ణ/శీ% మున్యా %యాఫ్వ,ూస్త్రవ: 25ఎతీం%, కులం : లంబాడా, %ూఎఎ%: కిరాణా షాప్, %=/శీ% కిష్టు తండా %ఎ /శీ% బావోజితండా గ్రామం, పెద్దవంగర మండలం, తన యొక్క ఇంటి వద్ద ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం సీసాలు బీరు సీసాలు అమ్ముతుందని సమాచారం లాగా వెంటనే కిష్టు తండాలోని నునావత్ జ్యోతి ఇంటి వద్దకు చేరుకొని తన కిరాణా షాప్ లో తనకి చేయగా అట్టి షాపులో మద్యం సీసాలు బీరు సీసాలు ఉండగా వెంటనే ఇద్దరు పంచులను పిలిపించి పంచనామా నిర్వహించి పంచుల సమక్షంలో 1. 66.5 లీటర్ల మద్యం బాటిల్లు మరియు 2. 65 లీటర్ల బీరు బాటిల్లు మొత్తం విలువ 89,510/- రూపాయలు గలవి స్వాధీన పరుచుకుని అట్టి నునావత్ జ్యోతి పై కేసు నమోదు చేయడం జరిగింది.

# ఉద్యోగ విరమణ సన్మాన సభ

- మూడు దశబ్దాల పాటు తపాలా శాఖలో పోస్టుమాన్ గా ఎనలేని సేవలు చేసిన బోగోజు భద్రయ్య చారి..
- అతిధులుగా విచ్చేసిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు మరియు
- పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనకదాసుల రాంచంద్రయ్య శర్మ.



**శుభ తెలంగాణ :** పెద్దవంగర మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో పోస్ట్ మ్యాన్ బోగోజు భద్రయ్య చారి పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి హాజరై,బోగోజు భద్రయ్య సోమలక్ష్మి దంపతులను సన్మానించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు, ఈ కార్యక్రమంలో భద్రయ్య చారి తోకుటుంబ సభ్యులు,తపాలా శాఖలో పని చేసిన వారంతా వారి సేవలు మరియు జ్ఞాపకాలు నెమరవేసుకున్నారు..

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వేములకొండ విద్యార్థి



**వలిగొండ శుభ తెలంగాణ** :ఈనెల 14 అక్టోబర్ 2023 శనివారం రోజున సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన 67వ ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి (నల్లగొండ,సూర్యాపేట,యాదాద్రి భువనగిరి) స్కూల్ గేమ్స్ లో భాగంగా వాలీబాల్ అండర్17 బాలికల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేములకొండ లో 10 వ తరగతి చదువుతున్న వల్కి మానస ఉత్తమ ప్రతిభ ను కనబరచి తేదీ 19 నుండి 21 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ ఎక్కలదేవి మల్లేశం తెలిపారు.
రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్. ప్రభాకర్ , గ్రామ సర్పంచ్ బోడ లక్ష్మమ్మబాలయ్య , ఎంపీటీసీ సామ రాంరెడ్డి , పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ బత్తుల గంగారం ,ఉప సర్పంచ్ కట్ట సత్తయ్య, గ్రామ వార్డు మెంబర్లు,పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, మరియు యువకులు అభినందించారు.

# కార్మికులను సన్మానించిన అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్.

- ఆరోగ్యమే మహాభాగ్యం నినాదంతో అబ్దుల్ కలాం ఆకర్స్.
- 11వ రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం ఉన్నత స్థానం.



**గూడూరు మహబూబాబాద్.శుభ తెలంగాణ :**భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం గూడూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ వారందరూ శాలువాతో సత్కరించడం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులు ఎండి.ఖాసిం మాట్లాడుతూ ఆ రోజులలో తినడానికి తిండి లేకపోయినా, చదువుకోవడానికి బీదరికంలో పుట్టి రైల్వే స్టేషన్లో ఏపీజే అబ్దుల్ కలాం న్యూస్ పేపర్ అమ్ముకొని చదువు యొక్క గొప్పతనాన్ని అందరికీ పంచిపెట్టి భారత దేశంలోనే 11వ రాష్ట్రపతిగా ఉన్నత స్థానాన్ని దక్కించుకున్న ఏపీజె అబ్దుల్ కలం ప్రజల కోసం పాటుపడిన మహోన్నత నాయకుడు, సైంటిస్టులకే సైంటిస్ట్ అయినా మరో గొప్ప వేత్త. ఆయన జయంతిని ఇంత గొప్పగా జరుపుకోవడం సంతోషకరమని కార్మికులకు శాలువ తో సత్కరించడం మర్చిపోలేని సంఘటన నాని ఆయన అన్నారు. కార్యక్రమంలో వాకార్ అసోసియేషన్ అధ్యక్షులు బాలాజి నాయక్, పెనుక ప్రబాకర్,లక్ష్మణ్ నాయక్, గోపీనాథ్,ముయ్యబోయిన వెంకన్న, మండల వెంకన్న, బట్టు సారయ్య,బత్తుల శ్రీనివాస్, ఉకే లక్ష్మయ్య, జన్ను సారయ్య, ఆకుతోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీకి భారీ షాక్, కాంగ్రెస్ లోకి భారీగా వలసలు



**శుభ తెలంగాణ :** జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునుతుల గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వెలికట్ట వెంకన్న ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన నాయకులు గౌడ సంఘం,యాదవుల సంఘం,రజాక సంఘం,పద్మశాలి సంఘం,మైనార్టీ సంఘం,కుమ్మరి సంఘం,మున్నూరు కాపు సంగం,పేరుక సంఘం,పూసల సంఘం,మాల సంఘం,
మాదిగ సంఘం ( ఎస్సీ ) చెందిన నాయకులు సుమారు 250 మంది పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ నరసయ్య మండల సీనియర్ నాయకులు కీసర సునీల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమరుగోమ్ముల వెంగళరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూదిమెట్ల యాకేష్ యాదవ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు కలీం, ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నబోయిన వెంకన్న,కోట వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు మహేందర్ యాదవ్, ఎస్సి సెల్అధ్యక్షుడు ధర్మారం బిక్షపతి, బీసీ సెల్ అధ్యక్షుడు వల్లబోజు రమేష్ నాగరాజు ,దొంగరి శ్రీను, కోటా శ్రీకాంత్, సోమన్న, రంగయ్య కొత్తగట్టు శ్రీనివాస్, శ్రీను,సక్రు, మహేష్ వీర్య యాకు రవి రఘు నరేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మేనిఫెస్టోలో ఉద్యమకారుల ప్రస్తావన మరిచిన కేసీఆర్-సంగిశెట్టి క్రిస్టఫర్

- ప్రాణాలను ఫణంగా పెట్టిన ఉద్యమకారులు మీకు గుర్తు లేరా..?
- రానున్న ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ ను బొంద పెడతాం
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్



**వలిగొండ శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడిన ఉద్యమకారులను అడ్రస్ లేకుండా చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఉద్యమకారుల ఊసే లేకుండా చేయడం కెసిఆర్ పతనానికి నిదర్శనమని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆదివారం న్యూస్ ఇండియా ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పైఆగ్రహం వ్యక్తం చేశారు వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ను రాజకీయంగా బొంద పెడతామని ఆయన విమర్శించారు.. ఉద్యమకారుల. ఉసురు టిఆర్ఎస్ ప్రభుత్వానికి కెసిఆర్ కు కచ్చితంగా తగులుతుందని ఓ ఉద్యమకారుడే శాపంగా ఆవేశంతో శాపనార్థాలు పెట్టారు ఈ రాష్ట్రం కోసం ఉద్యమకారులు పోరాటాలు చేసి నష్టపోయారో ఆ ఉద్యమకారుల ఉసురు తగిలి కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ చరిత్ర కనుమరుగు కావడం ఖాయమని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల సంక్షేమం ఆత్మ గౌరవం కోసం కొట్లాడుతుంటే పట్టించుకోని టిఆర్ఎస్ పార్టీ ఇక ఇంటికి పోవాల్సిందేనని ఆయన అన్నారు ఈ సమావేశంలో మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు ఎస్కే చాంద సంగిశెట్టి జనార్ధన్ శ్రీనివాస్ ఉమా నరసింహ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# నూతన మసీదు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత

- మతాలకతీతంగా ఏజేఆర్ ఆర్థిక సహాయాలు
- అడిగినవారికి కాదనకుండా ఇచ్చే దానగుణం ఉన్న ఎలిమినేటి జంగారెడ్డి
- తను పుట్టిన ఊరును బాగు చేయాలనే దృఢ సంకల్పం ఉన్న ఏజేఆర్



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామంలో నూతన మసీదు నిర్మాణం కోసం ముస్లిం మత పెద్దలు అడగగానే స్పందించి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి నిర్మాణానికి సరిపడా ఇటుకలను సుమారుగా ఒక లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయంగా అందిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. దీనితో ముస్లింలు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పహిల్వాన్పూర్ గ్రామ ప్రజలు ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ లో చేరిన రాజీవ్ గృహకల్ప కు చెందిన యువకులు...



**శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 126 జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహ కల్ప (%=+ఖ%) కు చెందిన సొప్పదండు అభి సుమారు 60 మంది యువకులతో కలిసి గాజులరామారంలోని బిజెపి అసెంబ్లీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి ఆయన బిజెపి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు అభివృద్ధికి ఆకర్షితులై బిజెపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, మహేందర్, శేఖర్, ప్రకాష్, చరణ్, ముకేశ్ మరియు పార్టీలో చేరిన వారు సంతోష్, సాయికిరణ్, దరణేష్, సాయికుమార్, దత్తు, రామకృష్ణ, ప్రదీప్, శ్రీకాంత్, నందకిషోర్, సుధీర్ కుమార్, రాహుల్ ,మాధవ్, వినయ్, నిఖిల్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజవర్గం టికెట్ బీసీలకు కేటాయించాలి-గోదా రాహుల్ గౌడ్



**వలిగొండ శుభ తెలంగాణ :**సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను మేము తక్షణమే ఈ క్షణం నుండే ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలోని ప్రతి గడపగడపకు తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ హయం లో కి వస్తే ఏ విధంగా ఈ పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుదని మేము వివరించడానికి ఇవ్వాళ నుండి పంజాల రామాంజనేయులు గౌడ్ నేతృత్వంలో మేము వెళ్లడానికి నిర్ణయించుకున్నాం అదేవిధంగా భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నేను ఉన్నాను అని కాంగ్రెస్ కేడర్ను కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చి ఈరోజు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేసిండు అదేవిధంగా ఈరోజు కొత్తగా వచ్చిన వాళ్ళు ఆశవాహులు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నారు కాని ఈరోజు ఢిల్లీ పెద్దలు తొలి జాబితా రిలీజ్ చేసినారు చేసినా కూడా భువనగిరి నియోజకవర్గ టికెట్ ఆపినారు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు బీసీ నాయకులకు ఇస్తారని ఆశిస్తున్నాము కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీలకు టికెట్ కేటాయించాలని చాలా కష్టపడుతున్నారు కాంగ్రెస్ పార్టీ బిజీ వాళ్లకి టికెట్టు కేటాయించాలని డిమాండ్ చేస్తా ఉన్నాము టికెట్ ఎవరికి వచ్చినా అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడతాము భువనగిరి టికెట్ గెలిపించుకొని అధిక సంఖ్యలో గెలిపించుకొని అధిష్టానానికి బహుమతిగా ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలని ఏ విధంగా అన్యాయం చేస్తున్నాయో వివరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం వల్ల న్యాయం జరుగుతుందని వివరించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడుతాము అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను గడపగడపకు కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఆరు గ్యారెంటీ కార్డును ప్రచార కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు గోదా రాహుల్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాబోయే రోజుల్లో బోనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిపియాలని ప్రచార కార్యక్రమంలో ప్రజలందరినీ కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ ఓపీసీసీ అధ్యక్షులు కాలియా నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి సాల్వేరు ఉపేందర్ జిల్లా కార్యదర్శి పవన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిట్ట మల్లారెడ్డి బొమ్మిడెల్లి రమేష్ వట్టిపల్లి శివకుమార్ గోదా సాయిలు వలిగొండ టౌన్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ చింటూ మల్లేష్ హర్షిత్ కార్తీక్ శరత్ యాదవ్ కళ్యాణ్ కృష్ణతదితరులు పాల్గొన్నారు

# టపాసులు పేల్చిన బిఆర్ఎస్ శ్రేణులు.

బిఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా.




**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ మేనిఫెస్టో ను విడుదల చేసిన సందర్భంగా గూడూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కుమారుడు సూర్యచంద్ర ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు టపాసులు పేల్చి రాబోయే ఎన్నికలలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు తీసుకొచ్చే ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్ళీ ప్రజల కోసం సరికొత్త రీతిలో మేనిఫెస్టో నూ రూపొందించి విడుదల చేశారని సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో గూడూరు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు జలగం. సంపత్ రావు, మాజీ ఎంపిటిసి అయిలబోయిన సమ్మక్క,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మండల కో ఆప్షన్ ఎండి రహీం , వైస్ ఎంపీపీ ఆరే.వీరన్న, మండల అధికార ప్రతినిధి నరసింహ నాయక్, మండల యూత్ అధ్యక్షులు కోడి రవి, మండల నాయకులు పెసరీ. శివ, నవీన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోడ.ఎల్లయ్య, కుమారస్వామి, విజయ్, వెంకన్న, సునీల్,సూరయ్య, కోట జంపయ్య, నాగరాజు, ముఖ్య కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి లో నూతనంగా ఏర్పాటుచేసిన పిస్తా హౌస్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్...



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ రెస్టారెంట్ ని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలకు ఆకర్షితులై మైనారిటీ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు..



**ఎల్బీనగర్,శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీకి చెందిన మైనారిటీ నాయకులు అజార్ భాయ్, జాకీర్ భాయ్ ల ఆధ్వర్యంలో పలువురు మైనారిటీ యువకులు ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ సమక్షంలో బి.ఎన్.రెడ్డి నగర్ లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంలో రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలకు ఆకర్షితులై యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని, ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో జావెద్, ఫారూఖ్, షబ్బీర్, మహ్మద్ ఇజామ్, ఫక్రుద్దీన్, మహ్మద్ సాజీద్, వహీద్, యం డి ఫయాజ్, ఆసీఫ్, వసీం, సలీం, ఖలీల్, మొయిన్ అత్తార్ తదితరులున్నారు. ఈ సందర్భంలో హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వగాని రాజు గౌడ్, శ్రీశైలం కురుమ తదితరులు చేరారు.

# కాంగ్రెస్ లో చేరిన గుండెంగా గ్రామస్తులు.

- 100 కుటుంబాలు చేరిక.
- ఎవరికి టికెట్ ఇచ్చినా అందరం కలిసి పని చేద్దాం.
- బిజెపి,బిఆర్ఎస్ పై తీవ్ర విమర్శ.
- మహబూబాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం.
- నూనవత్ రమేష్ నాయక్, కత్తి స్వామి.

**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్రంలో గతంలో పాలించిన కాంగ్రెస్ పాలకులు ప్రజలకు ఎన్నో సేవలు పథకాలు ప్రవేశపెట్టి ప్రజల అందరికీ మేలు చేసే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలోకి రాబోతుందని గుండెంగ గ్రామస్తులు గూడూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు బిఆర్ఎస్, బిజెపి నుండి చేరికలు జరిగాయని మండల అధ్యక్షులు నూనవత్ రమేష్ నాయక్, బ్లాక్ అద్యక్షులు కత్తి స్వామి తెలిపారు. వీరు ఇరువురు మాట్లాడుతూ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి వచ్చిన వారందరికీ మండల అధ్యక్షులు స్వాగతం పలికారు. కార్యకర్తలను ఉద్దేశించి రమేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికలలో గూడూరు మండల తరపున 5 వేల నుండి 8 వేల మెజారిటీ అందిస్తామని రమేష్ నాయక్ తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరికి టికెట్ ఇచ్చిన అందరం కలిసికట్టుగా పని చేయాలని ఆయన హితబోధ చేశారు. అలాగే కత్తి స్వామి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కందిక.సురేష్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగాయని, బిజెపి పార్టీ నుండి గుండెంగ సర్పంచ్ రవి సింగ్ రాథోడ్ నూ స్వాగతం పలికి ముందుగా కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కందిక సురేష్ బిఆర్ఎస్ యూత్ సెక్రెటరీ గుండెగా ను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నన్ని రోజులు ప్రజలకు కార్యకర్తలకు ఒరిగిందేమీ లేదని తొత్తుగా ఉన్నవాళ్లే వచ్చిందళ లాక్కుని తింటున్నారని అది చూసి తట్టుకోలేకనే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని కత్తి.స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ 6 గ్యారంటీ పథకాలతో ప్రజల్లోకి దూసుకుపోతున్నామని కాంగ్రెస్ పార్టీ పాలనలోకి వచ్చినంక ప్రజలందరికీ మేలు జరిగే విధంగా అమ్మ సోనియమ్మ మార్గదర్శకాలు రూపొందించారని, తెలంగాణ రాష్ట్రంలో మొన్నటికి మొన్న బిజెపి మీటింగ్ లో ప్రధానమంత్రి మోదీ భారీ బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తామని మోడీ చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఈ 10 సంవత్సరాలు మోడీ చేసిన అభివృద్ధి ఏంటి భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో ఏమీ అభివృద్ధి చేశాడని తెలంగాణ రాష్ట్రంలో అవకాశం ఇవ్వండి అని ఏ ముఖం పెట్టుకొని అడుగుతున్నాడని కత్తి.స్వామి బిజెపిపై మండిపడ్డారు. ఇక మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్.శంకర్ నాయక్ పై తీవ్ర విమర్శలు గుప్పారు. ఏది పడితే అది లాక్కొని తెలంగాణ ప్రభుత్వం రాకపోతే ఉన్న భూములైన అమ్ముకొని బతకవచ్చు అన్న తీరులో భూములను ఆక్రమించి ప్రజలకు చేసింది అభివృద్ధి ఏంటని కత్తి స్వామి అన్నారు. ఇకనైనా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్తారని రాబోయే కాలంలో మహబూబాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ప్రతి కార్యకర్త జెండా ఎగరడం కోసం ఎదురుచూస్తున్నాడని ఆ జెండా కింద అందరం కలిసి మెలిసి అహర్నిశలు కష్టపడాలని గెలుపుకు నాంది పలకాలని కత్తి.స్వామి కార్యకర్తల అందరికీ ధైర్యం నింపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చంటి స్వామి, సీనియర్ జిల్లా నాయకులు మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న,మాజీ టౌన్ అధ్యక్షులు రసూల్, టౌన్ అధ్యక్షులు రాసమల్ల.యాకయ్య, వాంకుడోత్ కొమ్మాలు, కామగాని చంద్రమౌళి, భీమగాని శ్రీనివాస్, గాజులగట్టు అధ్యక్షులు ఎల్లికట్టే వెంకన్న, గోపగాని యాదగిరి, సూర గంగయ్య, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ యాదవ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోత్ బాలు నాయక్, బిసి సెల్ మండల అధ్యక్షుడు రాజులపాటి యాకయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్, సూర శ్రీను వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్ మౌనమేనుక మరణం ఏమిటి


**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో బీఆర్ఎస్ నాయకునీ మౌనమేనుక మరణం ఏమిటి ఆయన పార్టీలోనే కొనసాగుతున్నాడా.. అసంతృప్తితో టేక్మాల్ మండలంలో కొందరు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉన్నారు. వారు కొన్ని రోజులుగా బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు వారు కొన్ని రోజుల క్రితం ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ను కలిసి ఆందోల్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే టికెట్ క్రాంతి కిరణ్ కు ఇవ్వద్దని వారి అనుచరులతో కలిసి వినతిపత్రం లిఖితపూర్వకంగా రాసి హరీష్ రావుకు ఇచ్చారు అయితే బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ 105 మంది ఎమ్మెల్యే అభ్యర్థులలో ఆందోల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా క్రాంతి కిరణ్ పేరు ప్రకటించారు అక్టోబర్ 15 ఆదివారం రోజున బీఆర్ఎస్ పార్టీ నుండి బీఫామ్ బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆందోల్ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్ కు అందజేశారు ఎప్పటినుండో మెదక్ జిల్లా కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్ వర్గం గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ప్రోగ్రామ్లకు దూరంగా ఉంటున్నారు మెదక్ జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్, పై టేక్మాల్ మండల ప్రజల నాయకులు మాట్లాడుకుంటున్న సందర్భంలో గతంలో ఎమ్మెల్యేగా బాబు మోహన్ ఉన్నప్పుడు టేక్మాల్ మండల అధ్యక్షుడిగా యూసుఫ్ కొనసాగారు. టిఆర్ఎస్ పార్టీ నుండి జిల్లా కో-ఆప్షన్ పదవి దక్కింది యూసుఫ్ తల్లి గారికి కుసంగి గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి సర్పంచ్ గా కొనసాగుతున్నారు ఇలాంటి సీనియర్ నాయకులు మండలానికి ఎంతో అవసరమని కొందరు మండల సీనియర్ నాయకులు అనుకుంటున్నారు వారి స్వగ్రామం కుసంగిలో సయ్యద్ యూసుఫ్ లేకుండానే పార్టీకి కార్యక్రమాలకు మెదక్ లో జరిగినటువంటి సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభలకు ఆయన స్వగ్రామం కుసంగి నుండి భారీ ఎత్తున తరలి వెళ్లారు అయినప్పటికీ కూడా యూసుఫ్ మౌనంగానే ఉన్నాడు ఇలాంటి నాయకులు సైలెంట్ గా ఉన్నప్పటికీ కూడా బీఆర్ఎస్ క్యాడర్ మాత్రం చెక్కుచెదరకుండా ఉత్సాహంతో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారు ఇది ఇలా ఉండగా టేక్మాల్ మండలంలో మెదక్ జిల్లా కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్ మౌనంగా ఉండడం వలన యూసుఫ్ వర్గం అసంతృప్తిగా ఉన్నట్టు సమాచారం

# ఘనంగా డాక్టర్ ఏపిజె. అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** దేశ అంతరిక్ష ప్రయోగాలకు, దేశ రక్షణలకు ఎంతగానో అబ్దుల్ కలామ్ కృషి చేశారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఎల్బినగర్ చిత్రాలేఅవుట్ లోని మహాత్మ గాంధీ లా కాలేజ్ నందు డాక్టర్ ఎపిజె. అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాస గుప్త మాట్లాడుతూ... అబ్దుల్ కలామ్ ఎరోనాటికల్ ఇంజనీరుగా రక్షణశాఖకు చెందిన డి.ఆర్.డి.ఓ లో చేరారు. 1962లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ – ఇస్రో చేరి ఎంతో ఘనత సాధించారని ఆయన సేవల్ని కొనియాడారు. అనంతరం ఉత్పల అరుణ జ్యోతి, డాక్టర్ నల్లదీగ శ్రీనివాసాచార్యులు, డాక్టర్ డి.చక్రధర్, లావు నరేంద్ర సాయి లకు ఎపిజె. అబ్దుల్ కలామ్ అవార్డతోపాటు ఘనంగా సత్కరించారు. డాక్టర్ లయన్ ఎస్. రామచంద్ర రావు ద్వారా పేద కళాకారులకు ఆర్థిక సహాయం అందజేశారు. చిన్నారులు చేసిననాత్యం అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ గంగుల గోవర్ధన్ రెడ్డి, చిత్ర లేఅవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, ఆకుతోట రాములు, మార్గం రాజేష్, నిర్వాహకులు కె. మురళీమోహన్ రాజు, ఎస్. రామచంద్ర రావు, గోదా కృష్ణా రెడ్డి, అలహరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకా నగర్ లో ఘనంగా జరిగిన ఎంగిలిపూల బతుకమ్మ....



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** ప్రకృతి పండుగ పూల పండుగ అయినా బతుకమ్మ పండుగను మన తెలంగాణ ప్రాంతంలో 9 రోజులు ఘనంగా జరుపుకుంటారని మొదటి రోజు పండుగని ఎంగిలిపూల బతుకమ్మ పేరుతో పిలుస్తారని ఈ సంస్కృతి కొన్ని వందల సంవత్సరాలుగా తెలంగాణలో ఉందని కూన మహాలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ కూనశ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఉత్సవాలలో భాగంగా స్థానిక ద్వారకా నగర్ లో జరిగిన బతుకమ్మల వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ద్వారక నగర్ వాసులు కలిసిమెలిసి కులమతాలకు అతీతంగా అన్ని పండుగలు చాలా బాగా జరుపుకుంటారు అని చెప్పి ద్వారకా నగర్ కాలనీ అంటేనే కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఒక మంచి పేరు ఉందని ఆయన కొనియాడారు, ఈ సందర్భంగా కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ ఇదేవిధంగా కలిసిమెలిసి పండుగలు జరుపుకోవాలని చెప్పి బతుకమ్మ పండుగ తెలంగాణలో మంచి ప్రాసస్తం ఉన్నదని దాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్న ద్వారకానగర్ కాలనీవాసులను ఆయన కొనియాడారు,ఈ కార్యక్రమంలో ద్వారకా నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దరువు అంజన్న వైస్ ప్రెసిడెంట్ హనుమంత రెడ్డి రాజు మరియు అడ్వైజర్ చంద్రయ్య , శేఖర్ , ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేందర్ శ్రీశైలం అరవింద్ కరుణాకర్ సాయి, టిఆర్ఎస్ నాయకులు కస్తూరి బాలరాజ్, ఓం ప్రకాష్ రెడ్డి,యాదవ రెడ్డి, రవీంద్రనాథ్, ఠాగూర్ రామరాజు, రమణారెడ్డి,రామ్మోహన్ రా వు, బ్యాంకు నారాయణ, ప్రభు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ యువతీ యువకులు చేసిన పలు ముత్యాలు అందరిని అలరించాయి.

# మునుగోడు నియోజకవర్గ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**పేదలు బతకాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలి**

**కాంగ్రెస్ ను ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం**

**ఉద్యోగ నియామకాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారు**

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి**



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**.మునుగోడు నియోజకవర్గం ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ద్యేయమని, బీఆర్ఎస్ ప్రభుత్వం పై విసుగెత్తిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, మునుగోడు నియోజకవర్గ గడ్డపై సిపిఐ, సిపిఎం పార్టీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి పూర్వవైభవాన్ని తీసుకొస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని చిన్న కొండూరు, పెద్ద కొండూరు, శేరిల్ల, మసీదు గూడెం, సింగరాయ చెరువు, తూర్పు గూడెం, ఎస్ లింగోటం, జైకేసారం, మందోళ్ల గూడెం, గ్రామాలలో ఆదివారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో అశేష జనవాహిని మధ్య చలమల్ల కృష్ణారెడ్డి ప్రజా చైతన్య యాత్రను నిర్వహించారు. చైతన్య యాత్రలో భాగంగా ఇంటింటికి తిరిగి వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అన్ని గ్రామాలలో అడుగడుగున మహిళలు మంగళహారతులతో చల్లమల్లకు స్వాగతం పలికారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలిస్తూ ఉచిత హామీలు ఎన్నో ఇచ్చి మరిచిపోయారని అన్నారు. 9 సంవత్సరాల నుండి ప్రజలు బీఆర్ఎస్ పాలనలో అరిగోస పెడుతున్నారని అన్నారు. ఇంటికో ఉద్యోగం, నీళ్లు, నియామకాలు, నిధులు అని చెప్పిన కేసిఆర్ వాటి గురించి మర్చిపోయారని తెలిపారు .తెలంగాణలో ఉద్యోగ నియామకాలు లేక నిరుద్యోగులు బీఆర్ఎస్ పాలనలో ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నియమాకాలు లేకపోవడంతో ఎంతోమందికి వయో పరిమితి కూడా దాటిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒకే సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి చూపిస్తామని అన్నారు. అలాగే మహిళలకు ప్రతినెల చేతి ఖర్చులకు 2500 రూపాయలు అందిస్తామని అన్నారు. 470 రూపాయలకే దీపం పథకం కింద గ్యాస్ ను అందించిన ఘనత కాంగ్రెస్ దేనని అన్నారు. కానీ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ ధరను పెంచి చోద్యం చూస్తున్నాయని అన్నారు. ప్రజలు సుఖంగా జీవించాలంటే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు, పెళ్లి చేసుకునే యువతులకు ఒక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఏక మొత్తంలో రెండు లక్షల రూపాయలను రుణమాఫీ చేస్తుందని అన్నారు. గతంలో కూడా రైతులకు ఏక మొత్తంలో రుణమాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ దేనని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ గృహాలు కనిపిస్తున్నాయి, కానీ నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు అని చెప్పి తమ సొంత పార్టీ వాళ్లకే అందజేసుకుంటున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది సొంత ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఇంటి జాగతో పాటు ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని తెలియజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రం వచ్చి తొమ్మిది సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు రేషన్ కార్డులు అందించలేకపోయారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ఇంటర్నేషనల్ స్థాయిలో పాఠశాలలను ఏర్పాటుచేసి ఉచిత విద్యా అందిస్తామని అన్నారు. రైతులకు ఒకేసారి రుణమాఫీతో పాటు, అనేక సబ్సిడీలతో కూడిన వ్యవసాయ పరికరాలను అందజేస్తామని తెలిపారు. పేదలు బతకాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వమును ఆదరించాలని కోరారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రంలోని ప్రజలకు కొత్త రేషన్ కార్డు తో పాటు తొమ్మిది రకాల సరుకులను అందజేస్తామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలలో బెల్ట్ షాపులను పూర్తిగా తొలగిస్తామని అన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో తనను ఆదరించినట్లయితే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి ,మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాధగోని శేఖర్ గౌడ్, జిల్లా నాయకుడు గూడూరు వెంకటరెడ్డి ,గ్రామ శాఖల అధ్యక్షులు తీగల చంద్రయ్య, బత్తుల శ్రీహరి, నల్లంకి వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంబరాలు జరిపిన బిఆర్ఎస్ శ్రేణులు

**శుభ తెలంగాణ :**

తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు, ప్రజాకర్షణ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నాము ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...



# విశ్వబ్రహ్మణ, విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనం..



ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి..

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ** :ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని విశ్వబ్రహ్మణ విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం చింతలకుంట ప్రళవి గార్డెన్స్ నందు నిర్వహించిన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... బీసీ వర్గాల ఆత్మగౌరవం కోసం తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. ఆదివారం చింతలకుంట నందు జరిగిన తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఆత్మీయ సభకు ముఖ్యఅతిథిగా హాజరైప్రసంగించారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు ఆత్మగౌరవ భవనానికి ఉప్పల్ భగాయత్‌లో 5 ఎకరాల భూమి కేటాయించినట్టు తెలిపారు.సమైక్యపాలనలో అప్పటి ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రం వచ్చాకే వారికి సీఎం కేసీఆర్ 5 ఎకరాల స్థలం కేటాయించడమే కాకుండా భవన నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో విశ్వబ్రాహ్మణుల న్యాయబద్ధమైన కోరికలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వెనుకబడిన కులాల వారి అభ్యున్నతి కోసం రాబోయే రోజుల్లో కేసీఆర్ మంచి పథకాలను తీసుకొస్తారని తెలిపారు. కావున వచ్చే ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేసారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసుకొని మృతి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సూర్య నగర్ కాలనీ గుర్రం సత్తిరెడ్డి పార్కింగ్ యాడ్ ఎదురుగా గల చెట్ల పొదల్లో గుర్తుతెలియని మగ వ్యక్తి సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయస్సు గల మనిషి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయిన వ్యక్తి ని ఆదివారం ఉదయం 9:30 కు హయత్ నగర్ పోలీసు లకు సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా మృతిదేహం యొక్క ఎడమ చేతి పైన రామచంద్రు పచ్చబొట్టు, కుడిచేతిపైన ఎస్ఎంఎల్ పచ్చబొట్టు ఉన్నది. అతను తెలుపు రంగు షర్టు పైన టైలర్ బ్రాండ్ పేరు ఫ్యాషన్ లుక్ టెక్స్టైల్స్ అండ్ టైలరింగ్, లాల్బాగ్ అంబర్పేట్, హైదరాబాద్ అనే లోగో ఉన్నది మృతుడు తెలుపు రంగు చుక్క, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు అని హయత్ నగర్ ఇన్స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసినవారు హయత్ నగర్ పోలీసు వారిని ఈ క్రింది ఫోన్ నెంబర్లు 8712662301, 8712662289 సంప్రదించగలరు.

# యూసుఫ్‌బాబుతో నేను కార్యక్రమంలో ముత్తుముల..

**గిద్దలూరు శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలోని 1వ వార్డులో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి ఆధ్వర్యంలో "బాబుతో నేను" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరిగి టిడిపి అధినేత చంద్రబాబు పై జగన్ రెడ్డి చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి, గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ జాఫర్ వలి, పట్టణ ప్రధాన కార్యదర్శి పందీటి రజినీబాబు ఎస్సీ సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, టి.ఎన్. టి.యు.సి అధ్యక్షులు ఉలాపు బాలచెన్నయ్య, బొడ్డు బాలవీరయ్య, షేక్ మదార్ వలి, షేక్ అనీఫ్, ముద్దార్స్ శ్రీను, బి. సతీష్ వర్మ, జి.ఎం వలి, గులాం గోవింద్, షేక్ నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి కిరణ్ కు ఎమ్మెల్యే టికెట్ రద్దు చేయాలని మంత్రి హరీష్ రావును కోరుతున్న మెదక్ జిల్లా కో - ఆప్షన్ సభ్యులు



Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com